రాయపర్తి: బీఆర్ఎస్ నేతలతో కలిసి బైక్‌పై ర్యాలీగా వస్తున్న ఎర్రబెల్లి, వరంగల్ నానీ గార్డెన్స్‌లో నినాదాలు చేస్తున్న పెద్ది దంపతులు, వర్ధన్నపేటలో దీక్షా దివస్ ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు, గీసుగొండ: బొడ్డుచింతలపల్లి నుంచి బయల్దేరిన నాయకులు

మహోద్యమానికి ఊపిరిలూదిన రోజే..

దీక్షా దివస్

- నవంబర్ 29 తర్వాత రాష్ట్ర సాధన ఉద్యమం ఉగ్రరూపం
- కేసీఆర్ ఆనవాళ్లను ఎవరూ చెరపలేరు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ద్విచక్ర వాహనాలపై వరంగల్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

రాయపర్తి, నవంబర్ 29: స్వరాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమానికి దీక్షా దివస్ ఊపిరిలూదిన రోజుగా చరిత్ర పుటల్లో సుస్థిర స్థానాన్ని లిఖించుకుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బీఆర్ఎస్ పిలుపు మేరకు శుక్రవారం వరంగల్‌లోని నానీ గార్డెన్స్‌లో జరిగిన దీక్షా దివస్‌లో పాల్గొనేందుకు మండలంలోని 40 గ్రామాల బీఆర్ఎస్ జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు బైక్‌లపై ర్యాలీగా తరలివెళ్లారు. మోటార్ సైకిళ్ల ర్యాలీని మండలకేంద్రంలోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బైక్ నడుపుతూ కార్యకర్తలను ఉత్సహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2009 నవంబర్ 29న కరీంనగర్ జిల్లా వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు సన్నద్ధమవుతున్న క్రమంలో నాటి ఆంధ్రా పాలకులు అరెస్ట్ చేసి ఖమ్మం జైలుకు తరలించడంతో తెలంగాణ ఉద్యమం మహోగ్రరూపాన్ని సంతరించుకున్నదని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజల హృదయాల్లో చెరుగని ముద్ర వేసుకున్న కేసీఆర్ ఆనవాళ్లను తొలగించడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, జిల్లా నాయకుడు బిల్ల సుధీర్ రెడ్డి, మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, ఆకుల సురేందర్‌రావు, గారె నర్సయ్య, పూస మధు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, అయిత రాంచందర్, ముద్రబోయిన సుధాకర్, మహ్మద్ అక్బర్, చందు రామ్‌యాదవ్, ఉబ్బని సింహాద్రి, అయిత రవి, మధు పాల్గొన్నారు.

వరంగల్: స్తూపం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు, కరీమాబాద్: ఉర్సులో ఉద్యమకారులకు మద్దతు తెలుపుతున్న కార్పొరేటర్ బిడ్డి కుమారస్వామి

దీక్షా దివస్‌కు మద్దతుగా..

కరీమాబాద్/నర్సంపేట/వర్ధన్నపేట/గీసుగొండ/దుగ్గొండి: వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని పలు చోట్ల ఉద్యమకారులు శుక్రవారం దీక్షా దివస్ చేపట్టారు. తిమ్మాపూర్ క్రాస్ వద్ద 43వ డివిజన్‌కు చెందిన ఉద్యమకారులు దీక్షా దివస్ నిర్వహించారు. ఉద్యమకారులకు 45వ డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జయశంకర్, ఇల్లందుల రవి, మ్యాకల సూరయ్య, క్రాంతి సదన్న, సాంబన్న, ప్రభాకర్, జగపతి, కిరణ్, శేఖర్, ఉదయ్, గోవర్ధన్, గౌస్ పాల్గొన్నారు. ఉర్సు చెట్లవారిగడ్డ వద్ద వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షా దివాస్‌కు కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, సిద్ధం రాజు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మరుపల్ల రవి, మేకల ఎల్లయ్య, అంకం దేవానంద్, కెంచ ఆనంద్, ప్రమీలాదేవి, తాళ్ల ఉమాదేవి, పప్పుల మంజుల, వనం కుమార్ పాల్గొన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున గ్రామాల్లో దీక్షా దివస్‌ను జరుపుకున్నారు. అనంతరం నర్సంపేట నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు వరంగల్ నానీ గార్డెన్స్‌లో జరిగిన దీక్షా దివస్‌కు తరలివెళ్లారు. వర్ధన్నపేటలో బీఆర్ఎస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణంతోపాటు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ నేతలు నినాదాలు చేశారు. వరంగల్‌కు తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, గోపాల్‌రావు, యుగేంధర్‌రావు, కొండేటి శ్రీనివాస్, చొప్పరి సోమయ్య, సురేశ్, రాజమణి, ఉమాదేవి, వెంకన్న పాల్గొన్నారు. గీసుగొండ మండలంతోపాటు గ్రేటర్ వరంగల్ 15, 16వ డివిజన్ల నుంచి బీఆర్ఎస్ నేతలు దీక్షా దివస్‌లో పాల్గొనేందుకు వరంగల్‌కు తరలివెళ్లారు. నాయకులు పోగుల యుగేంధర్, మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, నాయకులు సుంకరి శివకుమార్, శ్రీకాంత్, రాజేందర్, ప్రమోద్, రాజేందర్, రాజు పాల్గొన్నారు. దుగ్గొండి మండలం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు వరంగల్‌కు తరలివెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు శానబోయిన రాజ్‌కుమార్, ఊరటి మహిపాల్‌రెడ్డి, పొన్నం మొగిలి, కాట్ల భద్రయ్య, కే శ్రీనివాస్‌రెడ్డి, రజినీకర్‌రెడ్డి, పిండి కుమారస్వామి, బూర చందూగౌడ్ పాల్గొన్నారు.

దుగ్గొండి: పెద్ది, స్వప్నతో కలిసి దీక్షా దివస్‌కు తరలుతున్న బీఆర్ఎస్ నేతలు

ఉద్యమాన్ని మలుపు తిప్పిన దీక్షా దివస్

వరంగల్: తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజుగా దిక్షా దివస్ గుర్తుండి పోతుందని తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకుడు ఎండీ మసూద్ అన్నారు. వరంగల్ బల్దియా కార్యాలయ ఆవరణలోని దీక్షా దివస్ పైలాన్ వద్ద ఉద్యమకారులు జై కేసీఆర్.. జై తెలంగాణ నినాదాలు చేశారు.

దీక్షా దివస్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ నర్సంపేట మండల శ్రేణులు

దీక్షా దివస్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నర్సంపేటరూరల్, నవంబర్ 29: వరంగల్‌లోని నానీ గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్‌కు నర్సంపేట మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నామాల సత్యనారాయణ, ఈర్ల నర్సింహరాములు ఆధ్వర్యంలో నాయకులు మోతె పద్మనాభ రెడ్డి, మోతె జయపాల్‌రెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మోటూరి రవి, మచ్చిక నర్సయ్యగౌడ్, కడారి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీలు భూక్యా వీరన్న, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇదేం సంప్రదాయం?

రెగ్యులర్ నుంచి ఎయిడెడ్ స్కూల్‌కు డిప్యుటేషన్ తగునా?

గిర్మాజీపేట, నవంబర్ 29: రెగ్యులర్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడిని డిప్యుటేషన్‌పై ఎయిడెడ్ స్కూల్‌కు పంపాలని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన ఘటన జిల్లాలో చోటుచేసుకుంది. ఇదేం సంప్రదాయమని పలు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు ప్రభుత్వ వైఖరిని ఎండగడుతున్నారు. వివరాల్లోకి వెళ్లే.. వ్యాయామ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు ఎం మహేందర్ నల్లబెల్లి మండలం నారక్కపేట ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నాడు. అడ్జెస్ట్‌మెంట్ కోసం మహేందర్‌ను ఈ నెల 22న వరంగల్‌లోని ఏవీవీ ఎయిడెడ్ పాఠశాలకు డిప్యుటేషన్‌పై వెళ్లాలని డీఈవో జ్ఞానేశ్వర్ ఆదేశాలు జారీ చేశారు. ఇలా రెగ్యులర్ ఉపాధ్యాయులను ఎయిడెడ్ పాఠశాలలకు డిప్యుటేషన్‌పై పంపడం ఏంటని ఉపాధ్యాయ సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి.

బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

ముక్తానంద(ఫైల్)

గీసుగొండ, నవంబర్ 29: ఉరేసుకొని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలకేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగింది. సీఐ మహేందర్ కథనం ప్రకారం.. చాపర్తి ముక్తానంద (19) హనుమకొండలోని ఓ ప్రైవేటు కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కొంత కాలంగా అతడు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మనస్తాపం చెందిన ముక్తానంద ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మల్లారెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న చల్లా ధర్మారెడ్డి

మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ

గీసుగొండ, నవంబర్ 29: మండలకేంద్రంతోపాటు కొమ్మాలలో బీఆర్ఎస్ నాయకులు వీరాటి రవీందర్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి, వటుకుల చంద్రారెడ్డి తండ్రి మల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం ఆయా గ్రామాలకు చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మృతుల అంతిమయాత్రలో పాల్గొన్నారు. చల్లా వెంట మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, పార్టీ మండల కార్యదర్శి చల్లా వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు నాగేశ్వర్‌రావు, వీరాటి లింగారెడ్డి, రవీందర్‌రెడ్డి నాగయ్య, రాజేందర్, చంద్రారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు శిరిశే శ్రీకాంత్ పాల్గొన్నారు.

నిబద్ధతతో పని చేస్తే సమాజంలో గుర్తింపు

నర్సంపేటరూరల్, నవంబర్ 29: వృత్తి నిబద్ధతతో పని చేస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గురిజాల జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం గుడిపూరి రాంచందర్‌రావు ఉద్యోగ విరమణ చేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పెద్ది పాల్గొని రాంచందర్‌రావు దంపతులను ఘనంగా సత్కరించారు. అలాగే, పెద్ది మహేశ్వరంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చేరాల గోవర్ధన్‌ను పరామర్శించారు. అతడి తల్లి సారమ్మ(91) అనారోగ్యంతో మృతి చెందగా, గ్రామానికి చేరుకొని నివాళులర్పించారు.

జేసీబీ చోరీ కేసులో ముగ్గురి అరెస్టు

కరీమాబాద్, నవంబర్ 29: జేసీబీ చోరీ కేసులో ముగ్గురిని శుక్రవారం అరెస్టు చేసినట్లు మామునూరు సీఐ రమేశ్ తెలిపారు. బొల్లికుంటలో బొంత సంపత్ జేసీబీని తన ఇంటి వద్ద పెట్టాడు. మరుసటి రోజు ఉదయం చూడగా కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మామునూరు ఏసీపీ తిరుపతి ఆధ్వర్యంలో విచారణ చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాలతోపాటు స్థానికుల సహకారంతో బొల్లికుంటకు చెందిన ఒర్సు రవిని అదుపులోకి తీసుకుని విచారించారు. తన మిత్రుల సహకారంతో జేసీబీని దొంగిలించి రాంపూర్‌లో దాచినట్లు ఒప్పుకున్నాడు. దీంతో జేసీబీని స్వాధీనం చేసుకొని బొల్లికుంటకు చెందిన గుండాల రాజు, రాజస్థాన్‌కు చెందిన ఖాసీంను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయుల నిరసన

సంగెం, నవంబర్ 29: సంగెంలోని కేజీబీవీ, యూఆర్ఎస్‌లోని ఉపాధ్యాయులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించచి నిరసన తెలిపారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

కొనుగోళ్లను వేగవంతం చేయాలి

ఖానాపురం, నవంబర్ 29: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డీఏవో అనురాధ సూచించారు. ఈ మేరకు శుక్రవారం మండలకేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు సెంటర్లకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని రైతులను కోరారు. అదేవిధంగా వరి పంట కోసిన తర్వాత కొయ్యకాళ్లను కాల్చొద్దని, తద్వారా భూసారం దెబ్బతింటుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తల మృతి

గీసుగొండ, నవంబర్ 29: రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలోని కొనాయిమాకుల శివారులోని పీడీఆర్ గార్డెన్ వద్ద జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ ఉర్సు దర్గాకు చెందిన మహ్మద్ సుభాన్(36), సమ్రీన్(26) ప్యాసింజర్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఉదయం 9 గంటలకు ఇద్దరు కలిసి ఆటోలో వెళ్లి వరంగల్ మట్వాడ ప్రభుత్వ పాఠశాలలో వారి ముగ్గురు పిల్లలను దింపారు. ఆటోకు సీఎన్‌జీ గ్యాస్ ఫిల్లింగ్ కోసం దస్రుతండా శివారులోని గ్యాస్ స్టేషన్‌కు వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో వరంగల్ నుంచి వస్తున్న గూడ్స్ ట్రాలీ వాహనం ఎదురుగా ఢీకొట్టడంతో సమ్రీన్ అక్కడికక్కడే మృతి చెందింది. సుభాన్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 ద్వారా ఎంజీఎం దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. సమ్రీన్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కుమార్ తెలిపారు. భార్యాభర్తలిద్దరు మృతి చెందడంతో వారి పిల్లలు అనాథలయ్యారు. దీంతో వారి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

గీత కార్మికుడికి తీవ్రగాయాలు

నల్లబెల్లి, నవంబర్ 29: తాటిచెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడడంతో గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో జరిగింది. గుండ్లపహాడ్‌కు చెందిన చింత బాబు కల్లు తీసేందుకు తాడిచెట్టు ఎక్కుతుండగా జారిపడి గాయపడ్డాడు. చేనులో పత్తి ఏరుతున్న కూలీలు గమనించి అతడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అతడిని హనుమకొండలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు.

తాళం పగులగొట్టి ఇంట్లో చోరీ

ఖానాపురం, నవంబర్ 29: తాళం పగులగొట్టి ఇంట్లో చోరీకి పాల్పడిన ఘటన మండలకేంద్రంలోని టేకులతండాలో శుక్రవారం జరిగింది. ఎస్సై రఘుపతి కథనం ప్రకారం.. టేకులతండాకు చెందిన బోడ మంగ్యా ఇంటికి తాళం వేసి గురువారం రాత్రి తన భార్య భద్రమ్మతో కలిసి నర్సంపేటలోని కొడుకు శ్రీకాంత్ ఇంటికి వెళ్లారు. శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చేసరికి తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని 6 తులాల బంగారం, 25 తులాల వెండి ఆభరణాలు అపహరణకు గురయ్యాయి.

శాంతి భద్రతలపై అప్రమత్తంగా ఉండాలి

సుబేదారి, నవంబర్ 29: శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా పోలీసులను ఆదేశించారు. హనుమకొండలోని సీపీ కార్యాలయంలో శుక్రవారం నెల వారీ నేర సమీక్షించారు. స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు, దర్యాప్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, మహిళలపై జరిగిన నేరాల్లో వేగంగా దర్యాప్తు చేయాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, OSMAN(old name) s/o SHAIK MASTAN H.NO:-1-7-377, REVENUE COLONY HANAMKONDA, TELANGANA, have changed my name as SHAIK USMAN MIYA (New Name) and henceforth I will be called as SHAIK USMAN MIYA for all the future purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

'ప్రతిపాదనలు సిద్ధం చేయాలి'

గీసుగొండ, నవంబర్ 29: కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులోకి వచ్చే వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు రూ. 160 కోట్లతో నిర్మించనున్న నాలా పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. శాయంపేట గ్రామంలోని టెక్స్‌టైల్ పార్కును శుక్రవారం ఆమె అధికారులతో కలిసి సందర్శించారు. భూ నిర్వాసితులకు ఇచ్చే ఇండ్ల స్థలాల లేవుట్, రోడ్ల నిర్మాణల మ్యాప్‌ను పరిశీలించారు. డిసెంబర్ 7 ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పార్కును సందర్శించే అవకాశం ఉందన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

సీఎంఆర్ఎస్ చెక్కుల పంపిణీ

సంగెం, నవంబర్ 29: మండలకేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం సంగెం, వరంగల్ 17వ డివిజన్‌కు చెందిన అర్హులైన 54 మందికి రూ. 16,00,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఏవో చట్ల యాకయ్య, నాయకులు మాధవరెడ్డి, జనగాం రమేశ్, మడత కేశవులు, మెట్లుపెల్లి రమేశ్, వెంకటేశ్వర్లు, గుగులోత్ వీరమ్మ, నర్సింహానాయక్, ఇండ్ల రవికుమార్, కిశోర్‌యాదవ్, కాగితాల జగన్నాథచారి పాల్గొన్నారు. అలాగే, ఎమ్మెల్యేను సంగెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాక మాధవరావు కలిసి కాలేజీలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలుకు సహకరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

'క్లీనికల్ ఫార్మసిస్ట్ పాత్ర కీలకం'

కాశీబుగ్గ, నవంబర్ 29: మెరుగైన కీమోథెరపీ ఫలితాలను సాధించడంలో క్లీనికల్ ఫార్మసిస్ట్ పాత్రం ఎంతో కీలకమని ప్రముఖ కాన్సర్ వైద్య నిపుణుడు అవినాష్ తిప్పని అన్నారు. పైడిపల్లిలోని ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో ఇంటిగ్రేటింగ్ క్లీనికల్ ఫార్మసీ ఇన్ అంకాలజీ అనే అంశంపై శుక్రవారం యూనివర్సిటీ ఆఫ్ ఫ్రెండ్లీ యూఎస్ఏ అవేనిడ ఇన్నోవేషన్, ప్రతిమ కాన్సర్ ఆసుపత్రి, తాళ్ల పద్మవతి ఫార్మసీ కళాశాలలు సంయుక్తంగా సదస్సు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

అంబులెన్స్‌ను ఢీకొట్టిన టిప్పర్

గీసుగొండ, నవంబర్ 29: కొనాయిమాకుల ఎస్సారెస్పీ కెనాల్ నుంచి అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్ శుక్రవారం రాత్రి అంబులెన్స్‌ను ఢీకొట్టింది. దీంతో అంబులెన్స్ బోల్తా పడగా డ్రైవర్ తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. గీసుగొండలో ఒకరు ఆత్మహత్యకు యత్నించాడు. అతడికి కోసం వస్తున్న అంబులెన్స్‌ను టిప్పర్ ఢీకొట్టింది. అక్రమంగా మొరాన్ని టిప్పర్ల ద్వారా తరలిస్తుండడంతో తరచూ రోడ్డు ప్రమాదలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు.

'రెగ్యులర్ జడ్జిలను నియమించాలి'

నర్సంపేట, నవంబర్ 29: నర్సంపేట కోర్టులో రెగ్యులర్ జడ్జిలను నియమించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి కోరారు. శుక్రవారం జిల్లా పోర్టుపోలియో జడ్జి మోషమి భట్టచార్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రిన్సిపల్, అదనపు జూనియర్ సివిల్ జడ్జిలు లేకపోవడం వల్ల కక్షిదారులు ఇబ్బంది పడుతున్నారని రవి తెలిపారు. రెగ్యులర్ జడ్జిలు లేనందున నర్సంపేట కోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య పెరిగిపోతున్నదన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చిలువేరు కిరణ్, సీనియర్ అడ్వకేట్ దాసి రమేశ్, అంబటి రాజ్‌కుమార్, ఏజీపీ బండి శివకుమార్ పాల్గొన్నారు.

సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

గిర్మాజీపేట, నవంబర్ 29: సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా విదేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టోరల్ విద్యనభ్యసించేందుకు జిల్లాలోని మైనారిటీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి టీ రమేశ్ కోరారు. అభ్యర్థులు డిసెంబర్ 31లోగా www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. వివరాలకు 0870-2980533, 9550560175, 939 8860995 నంబర్లలో సంప్రదించాలని రమేశ్ కోరారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

ఎంజీఎం సందర్శించిన కలెక్టర్ సత్య శారద

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 29: వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె దవాఖానను సందర్శించారు. త్వరలో ప్రారంభించనున్న ఇందిరమ్మ క్యాంటిన్‌తోపాటు రోగులకు అనుకూలంగా ఉండేలా ఏర్పాటు చేసిన ఆరు నూతన ఓపీ టికెట్ కౌంటర్లు, వృద్ధుల ఓపీ విభాగం, విశ్రాంతి హాల్, మూత్రశాలలను పరిశీలించారు. నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఎంవోలు డాక్టర్ మురళి, డాక్టర్ శ్రీనివాస్, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ పాల్గొన్నారు.

సీఎం కప్‌ను విజయవంతంగా చేయాలి

ఖిలావరంగల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఎం కప్ 2024ను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తన చాంబర్‌లో సీఎం కప్ నిర్వహనపై అధికారులతో సమీక్షించారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. వచ్చే నెల 7, 8న గ్రామ స్థాయి, 10 నుంచి 12 వరకు మండల స్థాయి, 16 నుంచి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో వాలీబాల్, యోగా, అథ్లెటిక్స్, ఖోఖో, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, రెజ్లింగ్, హ్యాండ్‌బాల్, సైక్లింగ్, టేబుల్ టెన్నీస్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, అర్చరీ, చెస్, జూడో, బేస్ బాల్, నెట్ బాల్, సాఫ్ట్ బాల్, జిమ్నాస్టిక్, కరాటే, హాకీ, బాక్సింగ్, కిక్ బాక్సింగ్, స్విమ్మింగ్, షూటింగ్ పోటీలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో డీసీపీ రవీందర్, డీఎంహెచ్‌వో సాంబశివరావు, డీఎస్‌వో సత్యవాణి, డీపీవో కల్పన, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజిరెడ్డి, ఈఈ శ్రీనివాస్‌తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అలాగే, బొల్లికుంటలోని వాగ్దేవి కళాశాలలో ఏర్పాటు చేసిన సర్వే ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించి కలెక్టర్ పలు సూచనలు చేశారు.

మహిళా శక్తి క్యాంటీన్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

క్రీడా పోటీల్లో పాల్గొనాలి

కాశీబుగ్గ: జిల్లాస్థాయి చీఫ్ మినిస్టర్ కప్ నిర్వహణలో భాగంగా వివిధ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్లతో ఓసిటీ స్టేడియంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్‌డీవో సత్యవాణి ఏయే ఆటలు ఎక్కడ నిర్వహించాలో వాటి వివరాలను ఆయా అసోసియేషన్లకు క్లుప్తంగా వివరించారు. అలాగే, స్పోర్ట్స్ అథారిటీ వారు ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను కూడా వివరించారు. సీఎం కప్‌ను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్.వీరయ్య

నర్సంపేట, నవంబర్ 29: